జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 29 ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# నీట్ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):** జిల్లాలో మే 3న నిర్వహించనున్న నీట్ పరీక్షను ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మొత్తం 1179 మంది అభ్యర్థులు నాలుగు పరీక్ష కేంద్రాల్లో పరీక్ష రాయనున్నారని తెలిపారు. కేంద్రాల్లో విద్యుత్, సీసీ కెమెరాలు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అభ్యర్థులు హాల్ టికెట్‌లోని సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొబైల్ ఫోన్లను పూర్తిగా నిషేధించి, అభ్యర్థులపై కఠిన తనిఖీలు నిర్వహించాలన్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలు, వైద్య సేవలు, అంబులెన్స్, వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పరీక్ష నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పరీక్ష జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు ఎస్పీ రాములునాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# 'మల్ రెడ్డి వెంటనే మా ప్రయాణం

## కాంగ్రెస్‌లో చేరిన రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం

## నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే మల్ రెడ్డితోనే సాధ్యం

**- రాయపోల్ సర్పంచ్**

**రాయపోల్ గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా... ఎమ్మెల్యే రంగన్న**

ఇబ్రహీంపట్నం 28 ఏప్రిల్ ప్రజాజ్యోతి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణకు నిదర్శనంగా రాయపోల్ గ్రామ సర్పంచ్ మమత శ్రీశైలం, బీఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వం, అభివృద్ధి పట్ల ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసంతో గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారు. "మల్ రెడ్డి వెంటనే మా ప్రయాణం" అంటూ రాయపోల్ గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆశయాలకు అనుగుణం

# పాపిరెడ్డిగూడలో రూ.82 లక్షల బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రారంభం**

**గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబాటు**



కొత్తూర్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)కేశంపేట మండలంలోని పాపిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని అవాజీమియా పడకల్ గ్రామంలో రూ.82 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఘనంగా శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోం దని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, ప్రాంతీయ అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా కీ.శే. తాంద్ర వీరేందర్ రెడ్డి గారి చిరకాల కోరిక నెరవేర్చినందుకు ఎమ్మెల్యేకు మాజీ జడ్పీటీసీ తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి

# వెల్జాల్‌లో...ఘోర రోడ్డు ప్రమాదం

**- ఎదురెదురుగా రెండు కార్లు ఢీ..ఇద్దరు మృతి**

తలకొండపల్లి ఏప్రిల్28 (ప్రజాజ్యోతి); రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ సమీపంలో సోమవారం సాయంత్రం ఘోరమైన రోడ్డుప్రమాదం సంభవించింది.రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు.తలకొండపల్లి నుండి అంతార సు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన టెలికాం సేవలు పంపించాలి

**- టెలికాం అధికారులను ఆదేశించిన కలెక్టర్ దీపక్ తివారి**

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి): జిల్లాలో టెలికాం సేవల విస్తరణ, నెట్‌వర్క్ నాణ్యత మెరుగుదలపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధ్యక్షతన మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవల్ టెలికాం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ, దూర ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు, టవర్‌ల స్థాపనలో ఎదురవుతున్న ఇబ్బందులు,



# మూసివేసిన రేషన్ షాపులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు చేపట్టండి

### - మేడ్చల్ కలెక్టర్ ను కోరిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి** ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలు రేషన్ షాపులను మూసివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారుమూసివేసిన రేషన్ షాపులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ని మంగళవారం పరమేశ్వర్ రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు పౌర సరఫరాల శాఖ ఉప్పల్ సర్కిల్–×× పరిధిలో ఉన్న పలు రేషన్ దుకాణాలు పని చేయకపోవడంతో వేలాది రేషన్ కార్డు లబ్ధిదారులు తీవ్ర కష్టాలు పడుతున్నారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా పేదలు, రోజువారీ కూలీలు, వృద్ధులు, వికలాంగులు వంటి ఆర్థికంగా బలహీన వర్గాలపై రేషన్ షాపుల మూసివేత తీవ్ర ప్రభావం పడుతోందన్నారు రేషన్ షాపులు మూసివేయడంతో లబ్ధిదారులు అవసరమైన నిత్యావసర సరుకులు పొందడానికి దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఫలితంగా ప్రైవేట్ మార్కెట్లలో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ పరిస్థితి ప్రజల ఆహార భద్రతపై తీవ్ర ప్రభావం



చూపుతోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యాన్ని కూడా దెబ్బతీస్తోందన్నారు. అందువల్ల ప్రజల ప్రయోజనార్థం వెంటనే చర్యలు తీసుకుని, మూసివేసిన రేషన్ షాపులను తిరిగి ప్రారంభించాలని కోరారు అలాగే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగం రెడ్డి పూజారి హనుమంత్ పాల్గొన్నారు

# బారాస మైనార్టీ అధ్యక్షుడు రఫిక్ కు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పరామర్శ



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ భారత రాష్ట్ర సమితి పార్టీ మైనార్టీ అధ్యక్షుడు రఫిక్ తండ్రి మహమ్మద్ సర్దార్ ఇటీవల మరణించడం జరిగింది. ఈ క్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షుడు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ తో కలసి వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రఫిక్ తండ్రి మృతి చెందడం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. రఫిక్ కుటుంబానికి బారాస పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. బారాస పార్టీ శ్రేణులందరూ తమ కుటుంబ సభ్యులే అని, వారికి ఏ అవసరం ఉన్న ఎల్లవేళలా తనను సంప్రదించవచ్చునని అన్నారు.

# రామంతాపూర్ లో శ్రీ శ్రీ శ్రీ మహాకాళి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



**ఉప్పల్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి** రామంతాపూర్ డివిజన్, ఎండోమెంట్ కాలనీ లో శ్రీ శ్రీ శ్రీ మహాకాళి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకకు ముఖ్యఅతిథిగా ప్రజానాయకుడు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఆ మహాకాళి దేవి అమ్మవారి ప్రతిష్టతో ఆ ప్రాంతంలో దైవిక శక్తి పెరుగుతుందని, భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని విగ్రహ ప్రతిష్టాపన మన సనాతన ధర్మాన్ని, సాంప్రదాయాలను కాపాడుతుందని, రాబోయే తరాలకు మన సంస్కృతిని అందిస్తుందని తెలిపారు, ఈ మహోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను, స్థానిక నాయకులను భక్తులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా బీజేపీ సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్, తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపెల్లి ఉపేందర్, గుండె బిక్షపతి, దర్శనల సుధాకర్, ఊరే నాగేష్ గుప్తా, మామిళ్ల సుధాకర్ యాదవ్, బొడ్డుపల్లి ఆనంద్, ముత్యాల నాగేష్ ఆలయ కమిటీ చైర్మన్ సూర్వి బిష్మ గౌడ్ కమిటీ సభ్యులు సర్వ సత్తయ్య యాదవ్, రేవు కృష్ణయ్య, పాలకూర దాస్ గౌడ్, లింగాల నరేష్ గౌడ్, బుర్ర మహేందర్, భక్తులు పాల్గొన్నారు.



# హామీ నెరవేర్చిన కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి

### - పెళ్లి ఖర్చులకు రూ.25 వేల సాయం

**చేవెళ్ల, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని చేవెళ్ల మున్సిపాలిటీ 15 వ వార్డు కౌన్సిలర్, మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి ఆచరణలో చూపించారు. మహిళల పెళ్లి ఖర్చులకు రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఆమె, తాజాగా ఆ మాటను నిలబెట్టుకున్నారు. 15 వ వార్డుకు చెందిన గుడిసె రాములు కుమార్తె వివాహానికి చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో గుడిసె రాములు నివాసంలో మంగళవారం రూ.25 వేల నగదు సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.. మా ఊరు, మా వార్డు ఆడబిడ్డ పెళ్లికి తోడ్పాటు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత అని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చుకుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు అత్తెల్లి రమణారెడ్డి, నరేందర్‌రెడ్డి, గుత్తి శేఖర్, బీర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.


# హామీ నెరవేర్చిన కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి

### - పెళ్లి ఖర్చులకు రూ.25 వేల సాయం





**చేవెళ్ల, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని చేవెళ్ల మున్సిపాలిటీ 15 వ వార్డు కౌన్సిలర్, మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి ఆచరణలో చూపించారు. మహిళల పెళ్లి ఖర్చులకు రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఆమె, తాజాగా ఆ మాటను నిలబెట్టుకున్నారు. 15 వ వార్డుకు చెందిన గుడిసె రాములు కుమార్తె వివాహానికి చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో గుడిసె రాములు నివాసంలో మంగళవారం రూ.25 వేల నగదు సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.. మా ఊరు, మా వార్డు ఆడబిడ్డ పెళ్లికి తోడ్పాటు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత అని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చుకుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు అత్తెల్లి రమణారెడ్డి, నరేందర్‌రెడ్డి, గుత్తి శేఖర్, బీర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.


# అమరుల త్యాగాలతో ఎరుపెక్కిన దినం మేడే

### -సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ
### -సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)** అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు చిందించిన నెత్తుటి త్యాగ ఫలితమే నేటి మేడే అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు,141 వ మేడే ని పురస్కరించుకొని ఏఐటియుసి ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్ ని మంగళవారం రావి నారాయణరెడ్డి కాలనీ పేజ్ 3 భూ పోరాట కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు,సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఆందోజు రవీంద్ర చారి,ముత్యాల యాది రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో మరియు దేశంలో కార్మికులు అనేక పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించి తమ హక్కులని సాధించుకున్నారని అనేక కార్మిక చట్టాలు కూడా కేవలం పోరాటాలు ద్వారానే సాధ్యం అయిదాన్నారు. అడుక్కుంటే హక్కులు రావని పోరాటం ద్వారా మాత్రమే సాదించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్,బిఓసి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్,పొన్నాల యాదగిరి,నాయకులు మధు,వినోద్ నాయక్ పాల్గొన్నారు

# చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలి

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
### - కల్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఉప్పల్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి** కాప్రా మండల రెవెన్యూ కార్యాలయం లో కాప్రా మండలానికి చెందిన 80 మందికి కల్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్బం గా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల తో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ రాజేష్ డీటీ ప్రవీణ్ మండల రెవెన్యూ కార్యాలయం అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మైసమ్మ పోచమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### - మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**నందిగామ, ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని మేకగూడ గ్రామంలో మంగళవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలకు ముఖ్య అతిథిగా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మైసమ్మ పోచమ్మ దేవతల స్వరూపం బొడ్రాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి షామ్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వదేవతల సమ్మేళనం బొడ్రాయి సంబరం

### మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**కొత్తూర్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** నందిగామ మండలంలోని మేకగూడ గ్రామంలో మంగళవారం నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ట,మైసమ్మ పోచమ్మ పండుగ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ లతో కలిసి ప్రతిష్ట వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రకృతి ప్రకోపాల నుంచి కాపాడే సర్వదేవతల స్వరూపం బొడ్రాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విగ్నేష్ రెడ్డి, దామోదర్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## మత్స్య కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను మర్యాదపూర్వ కలుసుకున్న జవాజీ అనిల్ గౌడ్



**కొత్తూర్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** "సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మెట్టు సాయికుమార్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ను జవాజి అనిల్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూతన నియమాకశీ గురించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో ఆయన చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాలరాజు గౌడ్,రాజు,బాబర్ ఖాన్,వంశి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

- పామేన జ్యోతి భీమ్ భరత్
- ఎత్తుబారుపల్లిలో లేబర్ సెల్ గ్రామ కమిటీల ఏర్పాటు



**చేవెళ్ల, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):** భవన నిర్మాణ కార్మికులు తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు, లేబర్ సెల్ గౌరవ అధ్యక్షురాలు పామేన జ్యోతి భీమ్ భరత్ అన్నారు. ఎత్తుబారుపల్లి గ్రామంలో చేవెళ్ల నియోజకవర్గ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగినలేబర్ సెల్ ఐఎన్‌టీయూసీ నూతన గ్రామ కమిటీల నియామక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లేబర్ సెల్ గౌరవ అధ్యక్షురాలు పామేన జ్యోతి భీమ్ భరత్, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ అధ్యక్షుడు సయ్యద్ వసీం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తోల్కట్ట గ్రామ అధ్యక్షుడిగా వడ్ల రవీందర్ చారి, ఎత్తుబారుపల్లి గ్రామ అధ్యక్షుడిగా మేకగూడెం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్మిక చట్టం--1996 ప్రకారం సెక్షన్-12 కింద ప్రతి కార్మికుడు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు లేబర్ సెల్ ద్వారా లభించే హక్కులు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, తోల్కట్ట మాజీ సర్పంచ్ బొల్లిగిద్ద సత్యనారాయణ, మొయినాబాద్ మండల లేబర్ సెల్ అధ్యక్షుడు కె. హరినాథ్ గౌడ్, మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు ఎల్గని నరేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఉమ్మర్ ఖాన్, చనువల్లి కృష్ణ, మల్లని దాస్, బేగరి రమేష్, బుర్ర ప్రశాంత్, చాకలి అనిల్, మేకగూడెం శ్రీకాంత్, బేగరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డిగూడలో రూ.82 లక్షల బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రారంభం -- గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబాటు

**కొత్తూర్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** కేశంపేట మండలంలోని పాపిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని అవాజీమియా పడకల్ గ్రామంలో రూ.82 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఘనంగా శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, ప్రాంతీయ అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా కీ.శే. తాండ్ర వీరేందర్ రెడ్డి గారి చిరకాల కోరిక నెరవేర్చినందుకు ఎమ్మెల్యేకు మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, గ్రామ సర్పంచ్



శశిరేఖ యాదయ్య, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# కాలనీలో రోడ్లపై ఎవరైనా చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు

### రామకృష్ణ వీధిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తకుప్పలను శుభ్రం చేయించిన జనంపల్లి సురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు.శేర్లింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆదేశాల మేరకు వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ కాలనీలో పేరుకుపోయిన చెత్త చెదారని మున్సిపల్ సిబ్బంది గత రెండు రోజుల నుంచి చెత్తకుప్పలు, మట్టి దిబ్బలు, రాళ్లు వివిధ మట్టిని తొలగించి రోడ్లన్నీ శుభ్రం చేశారు. అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో తెలంగాణ ప్రభుత్వంలో కాలనీలో రోడ్లపై ఉన్న చెత్త చెదారాన్ని క్లీన్ గా ట్రాక్టర్ ద్వారా లోడ్ చేయించడం జరుగుతుందన్నారు. ఎవరైనా కాలనీవాసులు రోడ్డుపై చెత్త వేసినచో కఠిన చర్యలు తీసుకోబడునని అధ్యక్షులు కమిటీ సభ్యులు కాలనీవాసులకు తెలియజేశారు. కాలనీలో ఏ సమస్యలైనా ఎలాంటి కార్యక్రమాలైనా దగ్గర ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమ శాయశక్తుల కృషి చేస్తానని, ఎల్లప్పుడూ కాలనీలో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తూ కాలనీవాసుల ఆశీస్సులతో ముందుకెళ్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది జవాన్ కుమార్, సూపర్వైజర్ రవీందర్ నాయక్, కమిటీ సభ్యులు శ్రీధర్, జి ప్రసాద్, సుధాకర్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకాంక్షను నెరవేర్చల ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది

### -టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** ప్రతి పేదవాడి ఆకాంక్షను నెరవేర్చేలా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల 32 ప్రధాన డిమాండ్లను ఏకకాలంలో అంగీకరించి ఆమోదించినందుకు, సమ్మె విరమింప చేసినందుకు కృతజ్ఞతగా మంగళవారం కేపీహెచ్బీ కాలనీ బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్మికులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండి రమేష్ హాజరయ్యారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సమ్మె సందర్భంగా ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను కేవలం



రెండు రోజుల్లోనే పరిష్కరించి వారి డిమాండ్లకు అంగీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యల పట్ల వెటకార ధోరణితో వ్యవహరించిందన్నారు. శంకర్ గౌడ్ తొందరపాటు నిర్ణయంతో ఆత్మహత్యకి పాల్పడడం బాధాకరమన్నారు. అతని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కార్మికులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి జిందాబాద్ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

# దివ్యాంగురాలికి కొత్త ఆశా కిరణం

### మెరుగు శివకృష్ణ చొరవతో ఆర్టిఫిషియల్ రైట్ హ్యాండ్ అందజేత

**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని మరోసారి చాటిచెప్పే హృదయాన్ని కదిలించే సంఘటన కూకట్ పల్లిలో చోటుచేసుకుంది. కుత్బుల్లాపూర్‌కు చెందిన ఆశ అనే మైనారిటీ యువతి పుట్టుకతోనే కుడిచేయి చిన్నగా ఉండటంతో ఎన్నో సంవత్సరాలుగా రోజువారీ పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవిస్తోంది. ఈ నేపథ్యంలో ఆమె పరిస్థితిని గమనించిన తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మెరుగు శివకృష్ణ వెంటనే స్పందించి సహాయానికి ముందుకొచ్చారు. సమస్యను గంభీరంగా తీసుకున్న ఆయన, భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల పునర్వసతి కేంద్రం ట్రస్ట్‌ను సంప్రదించి, ఆశకు ఆర్టిఫిషియల్ రైట్ హ్యాండ్ అందేలా ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు. శివకృష్ణ చొరవతో ఆశకు కృత్రిమ చేయి అందడంతో ఆమె జీవితంలో నిజంగా కొత్త వెలుగు నిండింది. ఇప్పటివరకు కష్టంగా అనిపించిన అనేక పనులు ఇప్పుడు సులభంగా చేసుకునే స్థితి ఏర్పడింది. ఆమె ముఖంలో కనిపించిన ఆనందం, ఈ సహాయం విలువను స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ




మాట్లాడుతూ సమాజంలో ఇంకా ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న వారు చాలామంది ఉన్నారు. దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలి. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగ మహిళలకు విద్య, ఉపాధి, వివాహం వంటి అంశాల్లో ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆశ వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని కూడా ఆయన దాతలను మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ కేంద్రం ట్రస్ట్ మేనేజర్ నరేంద్ర, కూకట్ పల్లి సీనియర్ జర్నలిస్టు నాగరాజు, జినుక రఘు సంధ్య, టెక్నీషియన్ రఘు, మధు, స్వామి తదితరులు పాల్గొన్నారు. మనిషి మనసుంటే మార్పు సాధ్యమే... ఒక చేయి అందిస్తే, ఒక జీవితం వెలుగుతుంది!

# టీనేజ్ గర్భధారణ,ఎలోప్‌మెంట్‌పై అప్రమత్తంగా ఉండాలి

## - చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):** టీనేజ్‌లో గర్భధారణ, ఎలోప్‌మెంట్ వంటి సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో మంగళవారం పలు అంగన్వాడీ కేంద్రాల్లో "ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ"పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. చేవెళ్ల-1,2,3,4, ఊరెళ్ల-1,2, కేసారం, మల్లారెడ్డిగూడ, కందవాడ-1,2,3, మల్కాపూర్-1,2, దామరగిద్ద, రామన్నగూడ, ఇబ్రహీంపల్లి, మొండివాగు తదితర అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం వద్ద గల అంగన్వాడీ కేంద్రంలో చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక చైల్డ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అమ్మాయిలు సోషల్ మీడియా ప్రభావానికి లోనై తప్పుదోవ పట్టవద్దని సూచించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వినియోగాన్ని తగ్గించి, చదువుపై



దృష్టి పెట్టాలని కోరారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. వెంకటేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీను, పైండ్ల మధుసూదన్ రెడ్డి, మాధవి యాదిరెడ్డి, కరికే మీనాక్షి సత్యనారాయణ, పెద్దోళ్ల దయాకర్, సుచిత్ర బలవంత రెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, తాళ్లపల్లి నర్సింలు, ఎస్ఐ శిరీష, ఐసీడీఎస్ సూపర్వైజర్ రేవతి, అంగన్వాడీ టీచర్లు ఉమారాణి, అఫియా నూర్జహాన్, ప్రవీణ, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాంచేరి, కిష్టాపూర్‌లో చైల్డ్ సేఫ్టీ వీక్ అవగాహన



**చేవెళ్ల ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):** చైల్డ్ సేఫ్టీ వీక్ కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మండలం నాంచేరి, కిష్టాపూర్ గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులుమామిడి అశోక్ పాల్గొన్నారు. కిషోర్ బాలికలకు ఆరోగ్యం, పౌష్టికాహారం, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, టీనేజ్ వయసులో గర్భధారణ వల్ల కలిగే సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. చిన్న వయసులో గర్భధారణ వల్ల శారీరక, మానసిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. బాలికలు విద్యతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూర్ణ చందర్, పోలీస్ కానిస్టేబుల్ శ్రీనివాస్, గ్రామ సెక్రటరీ, వీవోఏ, సీసీ, అంగన్‌వాడీ టీచర్, ఆశా వర్కర్, మహిళా సంఘాల సభ్యులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# పిల్లల భద్రత వారోత్సవాలపై గ్రామాల్లో అవగాహన

**యాచారం, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** యాచారం, కురుమిద్ద, మాల్, నల్లవెల్లి, మంతన్ గౌరెల్లి గ్రామాల్లో పిల్లల భద్రత వారోత్సవాలు నిర్వహించారు. 15 ఏళ్లలో (టీనేజ్)గర్భం దాల్చడం (ఎలోప్మెంట్) రహస్య వివాహాలు, బాల్య వివాహాల నియంత్రణ, సోషల్ మీడియాకు దూరంగా ఉండడం ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. పిల్లల భద్రత పై అవగాహన కల్పించడంతోపాటు ప్రమాదాలను తగ్గించడమే వారోత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రధానంగా పిల్లలను సోషల్ మీడియా ప్రభావితం చేస్తుందని మితిమీరి సోషల్ మీడియాను ఉపయోగించడం వల్ల పిల్లల్లో ఆందోళన ఎక్కువ కావడం నిరాశలకు గురై తద్వారా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయే అవకాశం ఉందన్నారు. వీలైనంతగా సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలని చెప్పారు. బాల్యవివాహాలను ప్రోత్సహించిన వారికి తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని చెప్పారు. బాధ్యతాయుతంగా బాల్య వివాహాలను నియంత్రించాలని చెప్పారు. అనంతరం పిల్లల భద్రత వారోత్సవాలపై ప్రతిజ్ఞ




చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీఓ శ్రీలత, సూపరింటెండ్ శైలజ, ఐసిడిఎస్ సూపర్వైజర్ శైలజ, ఏపీఎం రవీందర్, పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# బాలానగర్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం

## - 5,000 మందికి పైగా హాజరు, ఆధ్యాత్మికం

**బాలానగర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రాంతంలో హిందూ ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆకర్షణీయంగా జరిగింది. బాలానగర్ జై శ్రీరామ్ జాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ మహాసభకు దాదాపు 5,000 మంది హిందూ సోదరులు, సోదరీమణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొదటిసారిగా బాలానగర్ వేదికపై ఈ స్థాయిలో హిందూ బంధువులందరూ ఒకే చోట చేరడం విశేషంగా నిలిచింది. ఈ సమ్మేళనం ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించింది. రంగురంగుల సాంస్కృతిక కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించగా, సామూహికంగా నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమానికి భక్తి మాధుర్యాన్ని చేకూర్చింది. పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ ఆదిత్య పరశ్రీ స్వామీజీ ఆధ్యాత్మిక ప్రవచనాలు సభలో ఉన్నవారిని ఆలోచింపజేస్తూ, భక్తి మార్గంలో నడిచేలా ప్రేరేపించాయి. అలాగే అఖిల భారత గో సేవ ఫౌండేషన్‌కు చెందిన శ్రీ బాలకృష్ణ గురుస్వామి గోసంరక్షణ ప్రాముఖ్యతపై ఇచ్చిన సందేశం ప్రజల్లో చైతన్యాన్ని కలిగించింది. ఈ మేరకు తెలంగాణ ప్రాంత నిర్వాహకులు కాచం రమేష్



సమాజంలో ఐక్యత, సేవాభావం అవసరాన్ని వివరించగా, తెలంగాణ సామాజిక కార్యకర్త రుక్మిదేవి సందేశం మహిళల పాత్ర, సమాజ నిర్మాణంలో వారి బాధ్యతలను స్పష్టంగా చేశారు. మొత్తంగా ఈ హిందూ సమ్మేళనం బాలానగర్ ప్రాంతంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు, హిందూ సమాజ ఐక్యతకు బలమైన వేదికగా నిలిచింది. పాల్గొన్నవారు ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# జూలపల్లిలో ఘనంగా 'చైల్డ్ సేఫ్టీ వీక్' అవగాహన సదస్సు



**తలకొండపల్లి, ఏప్రిల్27 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో రంగారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'చైల్డ్ సేఫ్టీ వీక్' అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ ఇంద్రాకంటి శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సమాజంలో బాలికల రక్షణ, చైల్డ్ సేఫ్టీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చార ు.ముఖ్యంగా టీనేజ్ గర్భధారణ,ఎలోప్‌మెంట్ (ప్రేమ వివాహాలు/పారిపోవడం) వంటి అంశాల వల్ల కలిగే దుష్పరిణామాలపై గ్రామస్తులకు,విద్యార్థులకు వివరించారు.బాల్య వివాహాలను అరికట్టడం మనందరి బాధ్యత అని వారు స్పష్టం చేశారు.ఏదైనా అత్యవసర సమయంలో 1098 లేదా 181 హెల్ప్‌లైన్ నంబర్లను ఆశ్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కె.రాజమణి, జి.మల్లీశ్వరి,బి.చిట్టి,గ్రామ కార్యదర్శి మహేష్,వార్డు సభ్యులు సంజీవ,నర్సింహా చారి,గ్రామ పెద్దలు యువకులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

## పెండింగ్ ఫీజులను విడుదల చేయాలని బిఆర్ఎస్వి డిమాండ్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో ఫీజుల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్వి పోస్టు కార్డు ఉద్యమం మంగళవారం నిర్వహించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాల వివిధ శాఖల్లో విద్యార్థులను కలసి, పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం పై పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించబడింది. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ ఫీజులను విడుదల చేయాలని బిఆర్ఎస్వి డిమాండ్ చేశారు. ఈ పోరుబాట కార్యక్రమానికి విద్యార్థులు పోరాటానికి మద్దతు పలికారు. ఇందులో బిఆర్ఎస్వి నాయకులు అఖిల్, రాజు యాదవ్, ప్రవీణ్ నాయక్, రవి కిరణ్, జై కృష్ణ, స్టాలిన్, దయాకర్, హరీష్, సాయి గౌడ్, చింటూ పాల్గొన్నారు.

# మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి ఇండియా కూటంకి మహిళా చేతులో గుణపాఠం తప్పదు

## బిజెపి సీనియర్ నాయకులు ఏ గోపాల్ రావు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** పార్లమెంటులో 33% రిజర్వేషన్ మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి ఇండియా కూటమికి మహిళలు రానున్న కాలంలో గుణపాఠం చెప్తారని శేరీ లింగంపల్లి బిజెపి సీనియర్ నాయకులు ఏ గోపాల్ రావు పేర్కొన్నారు. గోపాల్ రావు గృహంలో జరిగిన పాత్రికే యుల సమా వేశంలో ఆయన మాట ్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ఇండియాకు టంపై మహిళలు ఆక్రోషంతో ఉన్నారని, ప్రతి మ హిళ కాంగ్రెస్ పార్టీ మహిళలకు చేసిన



అన్యాయంపై ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రతీకారం తీసుకోవాలని ఎదురుచూస్తున్నారని గోపా లరావు పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ము ద్ర యోజన సుకన్య సమృద్ధి మాతృ వందన ఇతర అనేక పథకాలు మహిళల కోసం ప్రవేశపెట్టారని బిజెపి పార్టీలో మహిళా బిల్లుకు సంబంధం లేకుండా చట్టస భల్లో మహిళలకు నరేంద్ర మోడీ నాయకత్వంలో తగిన ప్రాతినిధ్యం లభిస్తుందని, రాబో యే ఏ ఎన్నికలలో అయినా బిజెపి ప్రభంజనం తప్పదని ఏ గోపాలరావు పేర్కొన్నారు.

# పేదింటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా ఇటుక పంపిణీ



**తలకొండపల్లి,ఏప్రిల్27 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామానికి చెందిన బక్కి అంజమ్మ ఇంటి నిర్మాణం కోసం స్థానిక నాయకుల ద్వారా రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్‌కు వివరించారు.వెంటనే ఆయన స్పందించి పేదింటి నిర్మాణంలో భాగంగా తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా సోమవారం గోడల కొరకు ఇటుక అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సహాయం పొందిన నిరుపేద కుటుంబ సభ్యులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వేంకటేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్,యాదయ్య,పవన్ వంశీ తదితరులు పాల్గొన్నారు..

## కమ్మెటలో ఘనంగా ఎల్లమ్మ బోనాల జాతర





**చేవెళ్ల ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం కమ్మెట గ్రామంలోని గౌడ సంఘం, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో వార్షిక బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. భక్తి, సంప్రదాయం, సంస్కృతి ప్రతిబి ంబించేలా బోనాలు, పోతురాజుల విన్యాసాలు, ఊరేగింపులతో జాతర వైభవం గా సాగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, ప్రతి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కలిసి అమ్మవారి కృపాకటాక్షాలు పొందేందుకు ఆలయానికి చేరు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.భక్తుల సందడితో ఆలయ పరిసరాలు కళకళలాడగా, ఊరేగింపులు, ప్రదర్శనలు విజయవంతంగా నిర్వహించారు. గ్రామ ప్రజల సహకారంతో మహోత్సవం విజయవంతంగా ముగిసింది.



ఈరోజు పౌర సంబంధాల శాఖ స్పెషల్ సెక్రటరీగా బాధ్యతలు తీసుకున్న శ్రీ ముకుంద రెడ్డి ఐఏఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు యం బి కృష్ణ యాదవ్ ఎం రమణ రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# రాయపోల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రంగారెడ్డి

### ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకే కొనుగోలు

### రైతులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాం: సెక్రటరీ ధనరాజ్



**ఇబ్రహీంపట్నం 28 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** రాచకొండమైలారం పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రంగారెడ్డి ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారంలోని రాచకొండమైలారం ప్రాథమిక వ్యవసాయ సహకారం రైతు సంఘం ఆధ్వర్యంలో రాయపోల్ గ్రామంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్నికి ముఖ్యఅతిథిగా హాజరైన, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఏఎంసి చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, రాయపోల్ గ్రామ సర్పంచ్ అచ్చన్న మమత శ్రీశైలంతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతులను రాజు చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. రైతుల ఎవరు కూడా దళారులను మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో, ధాన్యానికి నిర్ణయించిన గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని రైతులకు సూచించారు. బయట వ్యక్తులను నమ్మి మోసపోవద్దని, బయట వ్యక్తులకు అమ్ముకొని నష్టాల పాలు కావద్దని, ప్రభుత్వం సూచించిన కేంద్రాలలో దాన్యం అమ్ముకోవడం ద్వారా లాభాలు పొందవచ్చని, ఎమ్మెల్యే రంగారెడ్డి తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని, పిఏసిఎస్ సెక్రటరీ ధనరాజుకు, ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకు తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, తూకంలో అవకతవకలు జరగకుండా చూడాలని ఎమ్మెల్యే రంగారెడ్డి, అధికారులకు సూచించారు. పిఏసిఎస్ సెక్రటరీ ధనరాజ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టు బాటు ధర కల్పిస్తూ వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వారం రోజుల్లో డబ్బులు వాళ్ళ అకౌంట్లో జమ చేయడం జరుగ ుతుందని తెలిపారు. రైతులకు కావలసిన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అలాగే రైతులకు కావలసిన గోనెసంచులు కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రైతులు పండించిన చివరి గింజ వరకు, పిఏసిఎస్ సెంటర్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని ధనరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు, పిఏసిఎస్ అధికారులు, గ్రామ వార్డు సభ్యులు, రైతులు పలువురు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ హ్యాండోవర్‌లో సహకరించని మెసర్స్ ట్రాన్సాక్షనల్ అనలిస్ట్స్ సంస్థపై ఈఎస్‌డీ శాఖ పోలీస్ ఫిర్యాదు

**హైదరాబాద్ । 28 ఏప్రిల్ 2026**

విషయం: ప్రాజెక్ట్ హ్యాండోవర్‌లో సహకరించని మెసర్స్ ట్రాన్సాక్షనల్ అనలిస్ట్స్ సంస్థపై ఈఎస్‌డీ శాఖ పోలీస్ ఫిర్యాదు; పౌర సేవలకు ఎటువంటి అంతరాయం ఉండదని హామీ.

తెలంగాణ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ సేవల పంపిణీ (ఈఎస్‌డీ) శాఖ, ప్రాజెక్ట్ డేటా, సోర్స్ కోడ్ మరియు కార్యాచరణ రికార్డులను నూతన అమలు సంస్థకు చట్టబద్ధంగా అప్పగించడంలో నిరంతరం, ఉద్దేశపూర్వకంగా సహకరించని మెసర్స్ ట్రాన్సాక్షనల్ అనలిస్ట్స్ సంస్థపై నేడు అధికారిక పోలీసు ఫిర్యాదు దాఖలు చేసింది.

**నేపథ్యం**

గత సంవత్సరం ఐటీఈఈడసీ శాఖ నిర్వహించిన పోటీ టెండర్ ప్రక్రియ ద్వారా, గతంలో మెసర్స్ ట్రాన్సాక్షనల్ అనలిస్ట్స్ (ముఖ్య కార్యనిర్వాహక అధికారి శ్రీ శ్రీనివాస్ ఖత్తూరి నేతృత్వంలో) నిర్వహిస్తున్న ఈ ప్రాజెక్టు, నూతన అమలు భాగస్వామిగా మెసర్స్ ప్యూర్‌వ్యూ సంస్థకు అప్పగించబడింది. ఒప్పందం మరియు టెండర్ నిబంధనల ప్రకారం, పూర్వపు సంస్థ నిర్దిష్ట కాలవ్యవధిలో అన్ని ప్రాజెక్ట్ ఆస్తులు, పౌర డేటా రికార్డులు, కాన్ఫిగరేషన్‌లు మరియు కార్యాచరణ పత్రాలను స్పష్టంగా, ధృవీకరించదగిన రీతిలో అప్పగించవలసి ఉంది.పన్నెండు (12) నెలలకు పైగా కాలం గడిచినప్పటికీ, పదేపదే లిఖితపూర్వక గుర్తుచేయడాలు, అధికారిక శాఖ నోటీసులు, అనేక సమీక్ష సమావేశాలు జరిపినప్పటికీ, మెసర్స్ ట్రాన్సాక్షనల్ అనలిస్ట్స్ ముఖ్యమైన ప్రాజెక్ట్ డేటా మరియు కార్యాచరణ పత్రాలను శాఖకు, నూతన సంస్థకు పంచుకోవడానికి నిరాకరించింది. ఈ నిరంతర సహకార నిరాకరణ పౌర సేవల నిరంతర కొనసాగింపులో నివారించదగిన జాప్యానికి కారణమవుతోంది; ఇది రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళనగా పరిగణిస్తున్న అంశం.తీసుకున్న చర్యలునిరంతర అపాలన దృష్ట్యా, శాఖ ఈ క్రింది చర్యలు ప్రారంభించింది:6. సంబంధిత పోలీసు అధికారుల వద్ద అధికారిక మొదటి సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) దాఖలు చేయడం.7. మెసర్స్ ట్రాన్సాక్షనల్ అనలిస్ట్స్ సంస్థలోని ప్రస్తుత మరియు పూర్వ ఉద్యోగులందరికీ --- విచారణలో మరియు హ్యాండోవర్ ప్రక్రియలో సహకరించాలంటూ --- చట్టబద్ధ నోటీసులు జారీ చేయడం.8. ఫిర్యాదులో పేర్కొన్న ముఖ్య కార్యనిర్వాహక అధికారి శ్రీ శ్రీనివాస్ ఖత్తూరి సహా సంస్థ నాయకత్వాన్ని విచారణ నిమిత్తం అధికారికంగా పిలిపించే ప్రక్రియ ప్రారంభించడం.9. నిలువరించిన డేటా మరియు పత్రాల పరిధిని, ప్రభావాన్ని అంచనా వేయడానికి స్వతంత్ర సాంకేతిక ఆడిటర్‌లను నియమించడం.10. సాధారణ ఆర్థిక నియమావళి మరియు మూల టెండర్ నిబంధనల ప్రకారం --- జరిమానాలు, బ్లాక్‌లిస్టింగ్, నష్టపరిహారం వసూలు వంటి ఒప్పంద పరిష్కారాల పరిశీలన కోసం --- విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం.పౌర సేవల కొనసాగింపుఈఎస్‌డీ కమిషనర్, శాఖ ప్లాట్ ఫామ్‌ల ద్వారా అందించబడే ప్రజా సేవలకు ఎటువంటి అంతరాయం ఉండదని తెలంగాణ పౌరులకు హామీ ఇస్తున్నారు. పూర్వపు సంస్థ సహకార నిరాకరణ వల్ల ఏర్పడిన అంతరాన్ని పూడ్చుడానికి, నూతన సంస్థ మెసర్స్ ప్యూర్‌వ్యూకు పూర్తి పరిపాలనా మరియు సాంకేతిక మద్దతు అందించబడింది. అన్ని పౌర సేవలను నిరాటంకంగా అందించడానికి ఆకస్మిక చర్యలు ఇప్పటికే అమలులో ఉన్నాయి.ప్రజా సేవా పంపిణీని దెబ్బతీసే విక్రేత అవరోధాలపై తెలంగాణ ప్రభుత్వం తన శూన్య-సహన విధానాన్ని పునరుద్ఘాటిస్తుంది; పారదర్శక, జవాబుదారీ, పౌర-కేంద్రిత డిజిటల్ పాలనకు తన అచంచల నిబద్ధతను తిరిగి స్థిరపరుస్తుంది.

# కూకట్‌పల్లిలో 'సాఫ్ట్ మీడియా అకాడమీ' పేరుతో విద్యార్థులకు మోసం

### -ఎండీ పుష్పారెడ్డిపై తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ ఫిర్యాదు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** విముక్త చిరుతల కచ్చి పార్టీ అధికార ప్రతినిధి తెలంగాణ శ్యామ్, తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు నగేష్ సతీష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ, కూకట్‌పల్లిలో 'సాఫ్ట్ మీడియా అకాడమీ' పేరుతో నిర్వహిస్తున్న సంస్థ విద్యార్థుల నుంచి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేసి, సంవత్సరాలు గడుస్తున్నా పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారని తెలిపారు. దీనిపై ప్రశ్నించిన విద్యార్థులపై యాజమాన్యం దురుసుగా ప్రవర్తిస్తూ, అసభ్య పదజాలంతో, కులం పేరుతో దూషిస్తూ "మీకు దిక్కున్న చోట చెప్పుకోండి" అని బెదిరింపులకు దిగుతున్నట్లు విద్యార్థులు వాపోతున్నారని వారు పేర్కొన్నారు. బాధ్యత మరిచి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న మేనేజింగ్ డైరెక్టర్ పుష్పారెడ్డి, 'సాఫ్ట్ మీడియా అకాడమీ'పై తగిన చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధిత విద్యార్థులు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపి, విద్యార్థులకు న్యాయం చేసి, ఇలాంటి మోసపూరిత సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని విముక్త చిరుతల కచ్చి పార్టీ డిమాండ్ చేస్తున్నాయి.

# "మల్ రెడ్డి వెంటనే మా ప్రయాణం": మమత శ్రీశైలం

**కాంగ్రెస్‌లో చేరిన రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం**

**నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే మల్ రెడ్డితోనే సాధ్యం - రాయపోల్ సర్పంచ్**

**రాయపోల్ గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా... ఎమ్మెల్యే రంగన్న**





**ఇబ్రహీంపట్నం 28 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణకు నిదర్శనంగా రాయపోల్ గ్రామ సర్పంచ్ మమత శ్రీశైలం, బీఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వం, అభివృద్ధి పట్ల ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసంతో గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారు. "మల్ రెడ్డి వెంటనే మా ప్రయాణం" అంటూ రాయపోల్ గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత గౌరవం ఉంటుందని తెలిపారు. రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం చేరికతో స్థానికంగా కాంగ్రెస్ మరింత బలోపేతం అయ్యిందని నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న మద్దతు రాబోయే రోజుల్లో నియోజకవర్గ రాజకీయాల్లో కీలక మార్పులకు నాంది పలుకుతుందని అన్నారు.

**ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి...**

మల్ రెడ్డి వెంటనే మా ప్రయాణం" అంటూ రాయపోల్ గ్రామ సర్పంచ్ అన్నారు. ఎమ్మెల్యే రంగారెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, రాయపోల్ గ్రామ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం తెలిపారు. మునుముందు ఎమ్మెల్యే రంగారెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ కర్ణాకర్, మాజీ జెడ్పిటిసి మహిపాల్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, రాయపోల్ మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈసీ శేఖర్ మామ, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగారెడ్డి, మహేందర్ గౌడ్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# డిఫెన్స్ ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల హక్కుల కోసం ఐక్యంగా ముందుకు రావాలి

**- జాతీయ అధ్యక్షుడు నేతిరామ్ తగేల**



**బాలానగర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్‌లోని కంచన్‌బాగ్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్ డిఓ) ల్యాబ్ మీటింగ్ హాల్‌లో తెలంగాణ ఆల్ ఇండియా డిఫెన్స్ ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు నేతిరామ్ తగేల ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా వచ్చిన నేతిరామ్ తగేలని వివిధ డిఫెన్స్ ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఫెన్స్ రంగంలోని ఎస్సీ/ఎస్టీ అసోసియేషన్ సభ్యులు తప్పనిసరిగా ఫెడరేషన్ అఫిలియేషన్ తీసుకోవాలని పిలుపునిచ్చారు. అతి త్వరలో తెలంగాణలో కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి, దాని ద్వారా బలమైన రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని వెల్లడించారు. పరిశ్రమలలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని జాతీయ ఎస్సీ/ఎస్టీ కమిషన్ ముందు ఉంచి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని, కార్మికులు ఐక్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ ఇంచార్జ్, జాతీయ ప్రధాన కార్యదర్శి బాలోజీ, బీడీఎల్ మాజీ అడిషనల్ జనరల్ మేనేజర్ నరేందర్, తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కర్క నాగరాజు, లక్ష్మీనారాయణ, పట్టురమేష్, మంజుల, సురేష్, కోటి తదితరులు పాల్గొన్నారు. మిదాని, బీడీఎల్, ఆర్సీఐ, డిఆర్డిఓ, డిఆర్డీఎల్, ఓడిఎఫ్, డిఎంఆర్ఎల్ వంటి వివిధ డిఫెన్స్ ల్యాబ్స్‌కు చెందిన కార్మికులు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ సమావేశం ద్వారా డిఫెన్స్ రంగంలోని ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల ఐక్యతకు కొత్త ఊపు లభించిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# బాలికల భద్రత పట్ల అవగాహన సదస్సు

**తలకొండపల్లి,ఏప్రిల్28 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రగతి ప్రణాళికలో 99రోజుల ప్రణాళికలో బాగంగా సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో సోమవారం చైల్డ్ సేఫ్టీ వీక్ మరియు టీనేజ్ గర్భధారణ మరియు ఏలోప్ మెంట్‌పై అవగాహన సదస్సులు గ్రామ సర్పంచ్ అనిత శ్రీనివాస్ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికలను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ..కిషోర్ బాలికలు అంటే 10 నుంచి 19 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ఆడపిల్లలను కిషోర్ బాలికలు అంటారు అని,ఇది బాల్యం నుంచి యుక్త వయసుకు మారే దశ అని,ఈ వయసులో శారీరకంగా,మానసికంగా, చాలా మార్పులు జరుగుతాయి అని, జీవితంలో ఆరోగ్యానికి పునాదిపడేది,ఈ వయసులోనే వారు తెలిపారు.బాలికలు చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవద్దని,చిన్న వయసులో పెళ్లి చేసుకుంటే ఎర్లీ ప్రెగ్నెన్సీ వస్తుందని,ఆ వయసులో శరీరము మనసు పూర్తిగా ఎదగకముందే తల్లి కావడం వల్ల చాలా సమస్యలు వస్తాయని తెలియజేశారు.తల్లి ఆరోగ్యానికి నష్టాలు జరుగుతాయని,ఆ వయసులో తల్లి డెలివరీ అయ్యే సమయంలో ఎక్కువ రక్తం పోతుందని,ప్రీ ఎక్లాంప్సియాలో బీపీ పెరిగి కాళ్లు ముఖం వాపు రావడం,పిట్స్ వస్తే తల్లి బిడ్డ ఇద్దరికీ ప్రమాదం జరుగుతుందని చెప్పారు.అనంతరం గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.ఈ



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిత శ్రీనివాస్,ఉప సర్పంచ్ గోపాల్ నాయక్,వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్,ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ సావిత్రి,ఆశావర్కరస్,అంగన్వాడీ టీచర్స్ నిర్మల,శాంతి,విఓ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న కారు ఇద్దరు వ్యక్తుల మృతి



**యాచారం, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలతో రహదారులు నెత్తురోడుతున్నాయి. క్షణకాలం ఏమరుపాటు వల్ల రోడ్డు ప్రమాదాలు నిండు ప్రాణాలను బలిగొంటున్నాయి. యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో ఓ ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు ఈనెల 27న డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమా దం చోట ుచేసుకుంది. నగరం నుండి మాల్ వైపు వెళుతున్న ఆటో (ఏపీ28వై2724)ను మితిమీరిన వేగంతో అక్కడికి చేరుకున్న స్విఫ్ట్ కారు (టీఎస్ 07 ఈఎమ్ 1212) బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మాడుగుల మండలం నాగిళ్ల గ్రామానికి చెందిన కొర్ర జాను (47), అతని కుమారుడు కొర్ర నర్ష (39) తీవ్రం గా గాయపడ్డారు. సమాచారం మేరకు ప్రమాద స్థలానికి హుటాహుటిన చేరుకున్న పోలీసులు మన్నెగూడ మహోనియా హాస్పిటల్ కు ఒకరిని, లైఫ్ స్టార్ హాస్పిటల్ మరొకరిని తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారని సిఐ వెల్లడించారు.

## విద్యార్థులకు సైకిలు పంపిణీ



**కేశంపేట ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** కొండారెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు 92 మందికి సైకిల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సేవా దృక్పథంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్ సైకిళ్లు ఇవ్వడం అభినందనీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు మంగళవారం కొండారెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ ఆనంద్ కుమార్ అతని సోదరుడు బాలీశ్వర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకునే 92 మంది విద్యార్థులకు షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా విద్యార్థులకు సైకిలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోటే అన్ని రంగాలలో రాణిస్తారని చదువుతోటే పేరు ప్రఖ్యాతులు గడిస్తారని విద్యార్థులు మంచిగా చదువుకొని గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టాలని కోరారు గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు ఆనంద్ బాలేశ్వర్లు చేపట్టారని గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దిన ఘనత పల్లె బ్రదర్స్ కి దక్కుతుందని అన్నారు రాబోయే రోజుల్లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు పల్లె బ్రదర్స్ తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి కేశంపేట మాజీ సర్పంచ్ యానం శ్రీధర్ రెడ్డి పాపిరెడ్డి గూడెం సర్పంచ్ శశిరేఖ యాదయ్య భాస్కర్ గౌడ్ నాగేశ్వర్ కరుణాకర్ సత్యనారాయణ రాజు శ్రీను శివ అనసూయమ్మ గిరి యాదవ్ రాణి పర్వతాలు రాములు తో పాటు గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## లైలా కాలేజ్ వద్ద ట్రాఫిక్ పోలీసుల బ్లాక్ ఫిల్మ్ డ్రైవ్



**అల్వాల్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** అల్వాల్ లయోలా కాలేజ్ రోడ్లో సమీపంలో ట్రాఫిక్ పోలీ సులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వాహనాల గాజులపై అక్రమంగా అమర్చిన బ్లాక్ ఫిల్మ్‌లను గుర్తించి తొలగిస్తూ, రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా బ్లాక్ ఫిల్మ్‌లు ఉపయోగించడం వల్ల ప్రమాదాల సమయంలో లోపలి పరిస్థితి బయటికి కనిపించకపోవడం, చట్టపరమైన సమస్యలు తలెత్తడం వంటి అంశాలను అధికారులు వివరించారు.ఈ సందర్భంగా సీఐ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నగరంలో ట్రాఫిక్ నియమాల అమలు విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. రూల్స్‌ను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని, అందరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు.ఈ డ్రైవ్‌లో ఎస్సై కిషోర్ ఆధ్వర్యంలో ఈఎస్సై నరసింహ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. పలువురు వాహనదారులపై జరిమానాలు విధిస్తూ, భవిష్యత్తులో ఇటువంటి ఉల్లంఘనలు చేయవద్దని హెచ్చరిచారు.ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# ధరల నియంత్రణలో మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలం

**- టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆంగోత్ వెంకటేష్**

**- పెరిగిన నిత్యవసర ధరలతో పేద ప్రజలపై పెనుబారం నిత్యవసర వస్తువుల్ని కొనలేని దుర్భరమైన పరిస్థితి**



**యాచారం, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** సామాన్య ప్రజలపై పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు పెంచి మోదీ ప్రభుత్వం పెనుబారం మోపుతూ పేద ప్రజల నడ్డి విరుస్తుందని టిపిసిసి ప్రధాన కా ర్యదర్శి అంగోత్ వెంకటేష్ చెప్పారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ.. డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, పప్పులు, వంట నూనెలు ఇతర నిత్యవసర వస్తువుల ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోవ డంతో సామాన్య ప్రజల జీవనం అస్తవ్యస్తమైపోతుందని ధరల్ని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బిజెపి ప్రభుత్వానికి ఎప్పుడు పారిశ్రామికవేత్తలపై ధ్యాస ఉంటుందని పేద ప్రజల్ని మాత్రం విస్మరిస్తుందని విమర్శించారు. దేశాన్ని ఏలే బిజెపి పాలకులు మారాలని తద్వారా నిత్యవసర వస్తువుల ధరలు తగ్గడంతో సామాన్య ప్రజల జీవన విధానం కొంతైనా మెరుగుపడు తుందని చెప్పారు. మోడీ ప్రభుత్వం సామాన్యుల జీవన విధానాన్ని గాలికి వదిలేయడంతో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని చెప్పారు. మరోవైపు పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు నిత్యవసర వస్తువులు కొనలేని దుర్భరమైన పరిస్థితి నెలకొ ందని చెప్పారు. ఇప్పటికే విదేశీ విధానంలో విఫలమైన కేంద్రం.. ప్రజలను విపత్తు నుండి కాపాడంలో కూడా విఫలమైందని చెప్పారు. నిత్యవసర వస్తువుల ధరలు సామాన్యులకు గుదిబండగా కాకూడదని ధరలను నియంత్రించాలని కోరారు.

## బేగంపేట్‌లో టింటెడ్ గ్లాస్‌లపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్ --- 150 వాహనాలపై కేసులు



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 28.(ప్రజా జ్యోతి):** వాహనదారుల భద్రత, ట్రాఫిక్ నియమాల అమలు లక్ష్యంగా బేగంపేట్ ట్రాఫిక్ పోలీసులు మంగళవారం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. టింటెడ్ గ్లాస్ (బ్లాక్ ఫిల్మ్) వాడకంపై కఠిన చర్యలు తీసుకుంటూ నిర్వహించిన ఈ డ్రైవ్‌లో మొత్తం 150 వాహన యజమానులపై కేసులు నమోదు చేశారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్– × డిసిపి కే. రాహుల్ రెడ్డి సూచనలతో, అదనపు డీసీపీ షాకీర్ హుస్సేన్, ఏసిపి జి. శంకర్ రాజ్ నేతృత్వంలో ఈ తనిఖీలు కొనసాగాయి. హెచ్‌పిఎస్ అవుట్‌గేట్, రసూల్‌పురా, సిటిఓ జంక్షన్, బోయిన్‌పల్లి ప్రాంతాల్లో వాహనాలను ఆపి పరిశీలించారు. టింటెడ్ గ్లాస్‌లతో పాటు శబ్ద కాలుష్య సైలెన్సర్లు, నంబర్ ప్లేట్ ఉల్లంఘనలు, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ వినియోగం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం వంటి ఉల్లంఘనలపై కూడా కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో బేగంపేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. జానకి రాముడు, సబ్ ఇన్‌స్పెక్టర్లు హరీష్ గౌడ్, శివరాజ్, అశోక్ రెడ్డి, దేవిదాస్, సతీష్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.




# పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**విద్యార్థులు భవిష్యత్తుతో చెలగాటం వద్దు.!**

**ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ పయ్యంశెట్టి జగదీష్**

**మంగళపల్లి సాగర్ హైవేపై ఏబీవీపీ ధర్నా**

**భారీగా ట్రాఫిక్ జామ్ పోలీసుల రంగ ప్రవేశం**

**ఆందోళన కారులను అదుపు చేసి: ట్రాఫిక్ క్లియర్**



**ఇబ్రహీంపట్నం 28 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి - ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ పయ్యంశెట్టి జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శంషాబాద్ విభాగ్, రంగారెడ్డి జిల్లా, వీరపట్నం మంగళపల్లి చౌరస్తాలో, ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ పయ్యంశెట్టి జగదీష్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టి, సాగర్ హైవేపై బైఠాయించి ధర్నా చేయడం జరిగింది. దీంతో భారీగా ట్రాఫిక్ జామై రాకపోకలకు అంతరాయం కలిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళన కారులను అదుపులోకి తీసుకొని ట్రాఫిక్ సమస్యను తొలగించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ, గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్ లో 10,000 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా, నిమ్మకు నీరెత్తినట్టు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు. హై కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని పదేపదే కౌంటర్ దాఖలు చేయాలని చెప్పిన అసలు వినకుండా, ఫ్లీజ్ రియాబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర పనిలో ప్రభుత్వం ఉన్నదని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విద్యార్థుల దగ్గరే వసూలు చేయాలని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు, హై కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం బాధాకరం అని అన్నారు. ఇలాగైతే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారుతుందని, పై చదువులు చదవలేని విద్యార్థులు నిరుద్యోగులుగా మిగిలిపోవాల్సి వస్తుందని, ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్రపల్లి మహేందర్, ఢిల్లీ భానుప్రసాద్, స్టేట్ టెక్నికల్ సెల్ కో కోనూర్ చింతల గుణవంత్ రెడ్డి, స్టేట్ వనవాసి కో కన్వీనర్ మునవత్ రాజేష్, ఎస్ఎఫ్ఎస్ స్టేట్ కో కన్వీనర్ పుప్పాల ఆదర్శ్, స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ వెంకటరమణ, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ దంతజు జ్యోతి ప్రసాద్, నగర కార్యదర్శి వినయ్, గణ, రామ్, చరణ్, తిరుపతి, శివ, నాని, ప్రణీత్, రోహిత్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# చంపాపేట్ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం

**- పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** మంగళవారం ఉదయం చంపాపేట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ పర్యటనలో బైరమల్ గూడా చెరువు, ఎం.ఆర్.ఆర్ కాలనీ, చంపాపేట్ చౌరస్తా, మారుతి నగర్ కాలనీ, సామ సరస్వతి నగర్ కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైరమల్ గూడా మద్దెల చెరువు మురికి నీటితో కలుషితమై ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోందని పేర్కొన్నారు. గతంలో దివంగత నేత వంగ మధు చేసిన ప్రయత్నాలతో డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు చేసినప్పటికీ, సరైన నిర్వహణ లేకపోవడం మరియు పైప్‌లైన్ సామర్థ్యం తక్కువగా ఉండటంతో సమస్య కొనసాగుతోందని తెలిపారు. చెరువులోకి మురికి నీరు రాకుండా అదనపు పైప్‌లైన్ ఏర్పాటు చేసి కెపాసిటీ పెంచే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చెరువు పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని పేర్కొంటూ, వాటిని అరికట్టేందుకు పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయించే విషయంపై కూడా అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎం.ఆర్.ఆర్ కాలనీలో వరదనీటి సమస్య పరిష్కారానికి రూ.6 కోట్లతో బాక్స్ డ్రైనేజీ నిర్మాణం జరుగుతోందని, పనులు వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. యాదగిరి నగర్ కాలనీలో రూ.7 కోట్లతో చేపట్టిన వరద కాలువ పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో డ్రైనేజీ మరియు పైప్‌లైన్ వ్యవస్థలను విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని సూచిస్తూ, ప్రత్యేక అధికారులు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తాము నిరంతరం పర్యవేక్షిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి బిజెపి మాజీ కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, శ్వేతా మధుకర్ రెడ్డి, నరసింహ గుప్తా, చింతల సురేందర్ యాదవ్, పవన్ కుమార్, బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు వంగా సిద్ధాంత్ రెడ్డి, సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, లంకల రమేష్ రెడ్డి, శ్రీనివాస్ నాయుడు, గూడూరు అవినాష్ రెడ్డి, పాశం శ్రీశైలం, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, రాజేష్, సిల్వర్ అనిల్, యోగిరాజ్, శేఖర్, శ్రవణ్, వేణు, నరేందర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్, నరేష్, బసంత్, మరియు వివిధ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్‌లో...ఘోర రోడ్డు ప్రమాదం

**- ఎదురెదురుగా రెండు కార్లు ఢీ..ఇద్దరు మృతి**









**తలకొండపల్లి ఏప్రిల్28 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ సమీపంలో సోమవారం సాయంత్రం ఘోరమైన రోడ్డుప్రమాదం సంభవించింది. రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. తలకొండపల్లి నుండి అంతారం వస్తున్న కారు ఖా 07 స్గ 2013, అలాగే వెల్జాల్ నుండి హైదరాబాదు వెళ్తున్న కారు ఖా 07జీ 8473 రెండు కార్లు వేగంగా ఢీకొట్టుకోవడంతో నుజ్జునుజ్జు అయ్యాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతిచెందగా..మరో అయిదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెలితే..ఖా 07 స్గ 2013 కారులో అంతారం గ్రామానికి చెందిన పెద్ద శ్రీను(45), శారదమ్మ(52), శ్రీను గౌడ్(35), పద్మ మ్మ(48), రిషీ(4) ఉన్నట్లు తెలిపారు. ఈ కారులో ప్రయాణిస్తున్న పెద్ద శ్రీను(45), శారదమ్మ(52) ప్రమాదంలో ఆసుపత్రికి తరలించే క్రమంలో మరణించారని ఒకరి పరిస్థితి విషమంగా ఉందని తలకొండపల్లి ఇన్స్పెక్టర్ జానకిరాం రెడ్డి తెలిపారు. ఖా 07జీ 8473 ఈ కారులో ఉన్న మురళిదర్ శర్మ, దత్తులకి ఒకరికి చెయ్యి ఫ్రాక్చర్ అయి ఇంకొకరికి తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ విషయం పట్ల తలకొండపల్లి ఇన్స్పెక్టర్ జానకిరాం రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# బాలికల భవిష్యత్తే దేశ భవిష్యత్తు

**- తలకొండపల్లిలో చైల్డ్ సేఫ్టీ వీక్ కార్యక్రమంలి**
**- చదువు, ఆరోగ్యం, భద్రత...**
**కిశోర బాలికలకు సమగ్ర అవగాహన**
**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో, డాక్టర్స్, ఏపీఎం, ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్, ఎంపీ ఓ అంగన్వాడీ టీచర్స్**



**తలకొండపల్లి, ఏప్రిల్28 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం "చైల్డ్ సేఫ్టీ వీక్ " కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్,డాక్టరు ,,ఏపీఎం, ఎంపీఓ,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కిశోర బాలికలు సమాజ భవిష్యత్తు అని,వారి ఆరోగ్యం,భద్రత, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టడం అత్యంత అవసరమని ముఖ్య అతిథులు పేర్కొన్నారు.బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చదువు ద్వారానే అమ్మాయిలు తమ లక్ష్యాలను సాధించగలరని సూచించారు.యువతిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలని,అపరిచితులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని హెచ్చరించారు. తమ శరీరం మీద తమకే హక్కు ఉందనే అవగాహన ప్రతి బాలికకు ఉండాలని, ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు.అలాగే పౌష్టికాహారం, శుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసు కోవాలని వివరించారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా అవసరమని, ప్రతి బాలిక ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాలికలకు అవగాహన పత్రాలు పంపిణీ చేయగా, వారి సందేహాలకు నిపుణులు సమాధానాలు ఇచ్చారు.ఉపసర్పంచ్ నూకం కోటీశ్వర్ మాట్లాడుతూ. ..పిల్లల భద్రత కేవలం కుటుంబాల బాధ్యత మాత్రమే కాకుండా సమాజం మొత్తానికి సంబంధించిన బాధ్యత అని పేర్కొన్నారు. చిన్నారులపై జరిగే అనర్థాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా కిశోర బాలికలకు మంచి స్పర్శ -- చెడు స్పర్శపై అవగాహన కల్పించడం ద్వారా వారిలో ధైర్యం, స్వీయరక్షణ భావం పెంపొందించవచ్చని వివరించారు.ప్రభుత్వం చేపడుతున్న చైల్డ్ సేఫ్టీ చర్యలను ప్రతి గ్రామస్థుడు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చిన్నారుల రక్షణ కోసం ప్రతి ఇంటిలో అవగాహన పెంపొందించడం అత్యవసరమని, పిల్లల భవిష్యత్తు సురక్షితంగా ఉండాలంటే సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కిషోర బాలికలు స్థానిక మహిళలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జాతరకు ప్రజలు భారీగా తరలిరావాలి

**మహనీయుల ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలి బురాన్ ప్రభాకర్, బేగరి రాజు**



**మొయినాబాద్: ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** చేవెళ్ల నియోజకవర్గంలో ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న మహనీయుల జాతరను విజయవంతం చేయాలని మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, వైస్ చైర్మన్ బేగరి రాజు పిలుపునిచ్చారు. మంగళవారం మొయినాబాద్ మండల కేంద్రంలో మహనీయుల జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల ఆలోచనా విధానాన్ని సమాజంలో కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి కోసం వారు చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.మహనీయుల జయంతి కార్యక్రమాల సందర్భంగా నిర్వహించే ఈ జాతరలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, మహనీయుల ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ మాచనపల్లి రామస్వామి, నాయకులు పూలపల్లి వెంకటేష్, యండి అన్వర్ ఖాన్, బిక్షపతి, చాకలి వినోద్ కుమార్, ఎండి నూర్ భాయ్, సురేందర్ రెడ్డి, కావలి శ్రీనివాస్, యండి జాంగిర్ మహమ్మద్ ఇన్నోస్, సయ్యద్ ఇయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన టెలికాం సేవలు పంపించాలి

**- టెలికాం అధికారులను ఆదేశించిన కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి):** జిల్లాలో టెలికాం సేవల విస్తరణ, నెట్‌వర్క్ నాణ్యత మెరుగుదలపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధ్యక్షతన మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవల్ టెలికాం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ, దూర ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు, టవర్‌ల స్థాపనలో ఎదురవుతున్న ఇబ్బందులు, బ్రాడ్‌బ్యాండ్ విస్తరణపై సమీక్షించారు. టెలికాం సంస్థలు సేవల నాణ్యతను మెరుగుపరచి, నెట్‌వర్క్ లోపాలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ అనుమతులు, భూమి లభ్యత వంటి సమస్యలను సమన్వయంతో పరిష్కరించి ప్రజలకు నిరంతర, నాణ్యమైన టెలికాం సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ంగ్ వెంకటా చారి, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటుర్ , ఆర్ అండ్ బి శ్రీధర్ రెడ్డి, అటవీ శాఖా అధికారి జ్ఞానేశ్వర్ జిల్లా అధికారులు, టెలికాం సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్‌కు ప్రత్యేక యూజర్ మాన్యువల్

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 28( ప్రజా జ్యోతి):** జిల్లాలో కొత్తగా మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి గజిటెడ్ అధికారుల కోసం ప్రత్యేక వెరిఫికేషన్ యూజర్ మాన్యువల్‌ను విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఎంపీడీఓలు, ఎంపీఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.లబ్ధిదారుల ఎంపిక ప్రమాణాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, అవసరమైన పత్రాల పరిశీలన, ఆన్లైన్ నమోదు వంటి అంశాలపై ఈ మాన్యువల్‌లో స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని చెప్పారు. అర్హులైన వారికి న్యాయం జరిగేలా, ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని, మార్గదర్శకాలను కచ్చితంగా పాటించి వెరిఫికేషన్‌ను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, పీడీ హౌసింగ్ సయ్యద్ ముక్రం బాబా, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ తదితరులు పాల్గొన్నారు.

# సెన్సస్ 2027 స్వయం గణనపై పోలీసులకు అవగాహన

**- జిల్లా ఆదనపు ఎస్పీ రాములు నాయక్**



వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి): జిల్లా పోలీస్ కార్యాలయంలో సెన్సస్ 2027 స్వయం గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రక్రియపై పోలీసు సిబ్బందికి ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ బి. రాములు నాయక్ హాజరై మాట్లాడారు. డిజిటల్ గణన విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. స్వయం గణన ద్వారా ప్రజలు తమ వివరాలను సులభంగా, ఖచ్చితంగా నమోదు చేసుకోవచ్చని, దీనివల్ల సమయం ఆదా అవడంతో పాటు తప్పులు తగ్గుతాయని తెలిపారు. దేశాభివృద్ధికి జనగణన కీలకమని, పోలీసు సిబ్బంది దీనిని విజయవంతం చేయడంలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డీసీఆర్‌బీ డీఎస్పీ జానయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాస్ సిబ్బందికి సాంకేతిక అవగాహన కల్పించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు ఈ డిజిటల్ గణనపై అవగాహన కల్పించాలని సూచించారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు అందుబాటులో ఉన్న స్వయం గణన కోసం https://se.census.gov.in లింక్‌ను ఉపయోగించాలని తెలిపారు. సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ 1855 నెంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఖాజా మోహినోద్దీన్, ఉమెన్ పీఎస్ ఇన్స్పెక్టర్ వెంకటరాం, ఆర్ఐ నాగరాజు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సెన్సస్ జిల్లా ఇంచార్జ్ జంగయ్యతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య --- న్యూ బోయిన్‌పల్లిలో విషాదం

**బోయిన్ పల్లి, ఏప్రిల్ 28.(ప్రజా జ్యోతి)**: న్యూ బోయిన్‌పల్లి ప్రాంతంలో ఓ యువకుడు ఆర్థిక సమస్యల కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన విషాద సంఘటన మంగళ ˇవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, న్యూ బోయిన్‌పల్లి నివాసి బాబు సింగ్ చౌహాన్ (56) తన కుమారుడు గజేందర్ సింగ్ (28) గురించి ఫిర్యాదు చేశారు. ఈ నెల 28వ తేదీ ఉదయం సుమారు 9:30 గంటల సమయంలో గజేందర్ సింగ్ మద్యం సేవించి తన స్నేహితుడి ఇంటికి వెళ్లినట్లు సమాచారం.స్నేహితుడు ఇంటిలో లేని సమయంలో, గదిలో ఒంటరిగా ఉన్న గజేందర్ సింగ్ ఒక వీడియో రికార్డ్ చేసి, అనంతరం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనను గమనించిన స్నేహితుడు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు.ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఈ ఘోర నిర్ణయం తీసుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి : బంట్వారం ఎస్ఐ విమల



**బంట్వారం ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** బాల్యవివాహాలను అరికట్టాలని, సోషల్ మీడియాను ఎవరు కూడా తప్పుగా ఉపయోగించవద్దని ఎస్ఐ విమల అన్నారు. మండల కేంద్రంలోని మంగళవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో ఏపిఎం ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన కిషోర బాలికల అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఐ విమల మాట్లాడుతూ...బాల్య వివాహాలు సమాజానికి శాపంగా మారుతున్నాయని అన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికల భవిష్యత్తు దెబ్బతింటుందని, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు సరైన విద్య అందించి, చట్టబద్ధ వయస్సు వచ్చిన తరువాతే వివాహాలు జరిపించాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, తహసిల్దార్ విజయ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భ్రమరాంబ, స్థానిక సర్పంచ్ మల్లేశం, అంగన్వాడీలు నర్సమ్మ, రేణుక, సీసీలు నరసింహులు, ప్రకాష్, అరుణ్ కుమార్, లక్ష్మయ్య, రాశీరెడ్డి కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.